# అమ్మ

## - కె.నాగేశ్వరరావు

కూతురు నిఖిత కొడుకు భార్గవ్‌తో ఆటో దిగుతోంది. కుమారి ఆనందంగా వాళ్ళకి ఎదురొచ్చింది. భార్గవ్ 'అమ్మమ్మ' అంటూ కుమారిని కౌగలించుకున్నాడు.

ఆటోవాడికి నిఖిత వంద నోటిస్తుంటే వాడు చిల్లర లేదంటున్నాడు.

"నేనిస్తానుండవే తల్లీ" అంటూ కుమారి లోపలికి వెళ్ళి ఇరవై రూపాయలు తీసుకొచ్చి ఆటో వాడికిచ్చింది.

"కొంచెం మంచినీళ్లియ్యమ్మా!" అంటూ నీరసంగా తల్లి మంచంపై వాలింది నిఖిత.

"ఎప్పుడు బయల్దేరారే! భోజనాలు చేశారా! వంట చేసెయ్యనా?" మంచినీళ్లిస్తూ ఆప్యాయంగా అడిగింది తల్లి.

"ఎక్కడి భోజనమమ్మా! భార్గవ్‌కి ఈరోజు స్కూలులేదు. ఆయనకి వంటచేసి పంపేసి ఇలా వచ్చేశాను. నీతో కలిసి భోంచేద్దామని" అంది నిఖిత.

నిఖిత విజయవాడ గాంధీనగర్‌లో ఉంటుంది. తల్లి కుమారి పటమటలో ఉంటుంది. నిఖిత భర్త రాజేష్ కాలేజీలో ఇన్‌ఛార్జీగా పనిచేస్తున్నాడు.

"మంచిపని చేశావు నిఖిత. ఎంతసేపు! చిటికెలో వంట చేసెయ్యనూ!" కిరోసిన్ స్టవ్ అంటిస్తూ అంది కుమారి.

"ఏం కూర వండుకున్నావమ్మా" కాళ్ళు కడుక్కొనొచ్చి మంచంపై కూర్చుంటూ అడిగింది నిఖిత.

"గుత్తివంకాయ కూర, మామిడికాయ పప్పు" బియ్యం కడుగుతూ ఆప్యాయంగా నిఖితవైపు చూస్తూ అంది కుమారి.

నిఖిత భోజనానికి కూర్చుంది కొడుకు భార్గవ్‌తో. గుత్తివంకాయ కూర, మామిడికాయ పప్పు మొత్తం నిఖితకు, మనవడికి వడ్డించింది కుమారి. తను టమోటోపచ్చడి వేసుకొని భోజనం ముగించింది.

భోజనాలు అయ్యాక తల్లి పళ్ళాలు తీస్తుంటే అప్పుడంది నిఖిత చెయ్యి తుడుచుకుని మంచంపై కూర్చుంటూ, "ఏంటమ్మా! నువ్వసలు కూర, పప్పు వేసుకోనేలేదు, పచ్చడి మెతుకులు తిన్నావు."

ఆ మాటలకు తల్లి మనసు ఆర్ద్రమయ్యింది. "చాల్లే ఊరుకో! ఎప్పుడూ తినడం లేదా ఏమిటి?" అంది నవ్వేస్తూ. 'మరి కూతురు మాత్రం అక్కడ భర్తతో అన్నీ తినడం లేదేమిటి!' అనుకోలేదా అనురాగమూర్తి.

సాయంత్రం వరకూ ఉండి తల్లిచేత మిరపకాయ బజ్జీలు వేయించుకుని తిని భార్గవ్‌తో బయలుదేరి బస్టాప్‌కేసి నడిచింది నిఖిత.

ఇంటికి పోగానే భార్గవ్ తండ్రితో చెప్పాడు, "డాడీ! ఏం వెళ్ళేటప్పుడు ఆటోలో వెళ్ళాం" అని.

"ఇరవై తగలేసి ఆటోలో ఎందుకే?" భార్యపై ముద్దుగా విసుక్కున్నాడు రాజేష్.

"మా అమ్మ ఇచ్చిందిలేండి" విసురుగా అంది నిఖిత.

"మీ అమ్మ డబ్బులు డబ్బులు కావా? ఆమెకు మాత్రం ఎక్కడ నుండి వస్తాయే చెప్పు" అనునయంగా అన్నాడు రాజేష్.

"మీరు ఊరికే మా అమ్మమీద జాలిపడి ఆమెని లేనిదాన్ని చెయ్యకండి. నేను కాస్త అక్కడ ఎంజాయ్ చెయ్యాలనుకుంటుంటే" విసుక్కుంటూ వంటగదిలోకి వెళ్ళింది నిఖిత.


నిట్టూరుస్తూ కుర్చీలో కూలబడ్డాడు రాజేష్. వంటగదిలోంచి బయటకు వచ్చిన నిఖిత, "ఏమండీ మనకి త్వరలో పాతికవేలు వస్తాయి మా అమ్మ నుంచి తెలుసా!" అంది గర్వంగా తలెగరేస్తూ నిఖిత.

"మనకిచ్చేదేదో ఇచ్చేశారు కదా! ఆ డబ్బుపై మనకెందుకు ఆశ! రేపు ఆవిడకి అనారోగ్యం వచ్చినా, మరే అవసరం వచ్చినా ఉండాలికదా! పైగా అది ఆవిడ సొమ్ము. ఆవిడిష్టం. మనకి హక్కు లేదు" అన్నాడు భార్య అత్యాశ తెలిసిన రాజేష్ మెల్లగా.

"ఆవిడ మాకివ్వక ఏం చేసుకుంటుంది? మీవన్నీ వితండవాదనలూ, లోక విరుద్ధపు ఆలోచనలూనూ" భర్తపై చిరాకు పడింది నిఖిత.

నిఖిత తండ్రి అంటే కుమారి భర్త చెప్పులషాపులో సేల్స్‌మేన్‌గా పనిచేస్తూ ఇటీవలె చనిపోయాడు. ఇద్దరాడపిల్లలకీ పెళ్ళి, పేరంటాలకు చాలా ఖర్చయింది. స్వంత ఇల్లు కట్టలేకపోయాడు. అప్పులు పోను కుమారికి భర్తవల్ల దక్కిన మొత్తంలో ఒక యాభైవేలే మిగిలాయి. వాటినే ఇంటి ఓనరు రాజుగారి ద్వారా వడ్డీకిచ్చి ఆ వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తోందావిడ.

ఉగాది దగ్గర పడింది. రాజేష్ సంక్రాంతికే రెండు చీరలుకొంటూ, ఉగాదికింక అడగొద్దని చెప్పేశాడు భార్యకి. నిఖిత రెండు చీరలు కట్టేసుకుంది. పండక్కి కొత్తచీర కొనుక్కోవాలనుందామెకి. భర్తను నోరు తెరిచి అడిగిందా, ఫామిలీ బడ్జెట్ రామా



యణం అంతా విప్పి తలబొప్పికట్టిస్తాడు. ఏం చెయ్యాలి? అమ్మనడిగితే! ఈ ఆలోచన మెరుపులా ఆమె శరీరమంతా ప్రవహించి చురుకుతనాన్ని తెచ్చింది. భర్తని కాలేజీకి, భార్గవ్‌ను స్కూలుకీ పంపి, చకచకా తల్లి దగ్గరికి బయలుదేరింది.

నిఖిత తల్లి ఇంటికి వెళ్ళేసరికి ఆమె ఇరుగుపొరుగు వారితో కలిసి శివాలయానికి బయలుదేరుతూ నిఖితని చూస్తూనే 'రామ్మా' అంది కుమారి అభిమానంగా.

"ఎక్కడికి బయలుదేరావ్?" అంది నిఖిత మొహం మాడ్చుకుంటూ.

ఆ మాత్రానికే తల్లి మనసు విలవిల్లాడింది.

"ఏమక్రా! నేను రానుగానీ మీరు వెళ్ళిరండి" అంది కుమారి వాళ్ళతో.


"ఊర్లో ఉండే కూతురేకదా, మళ్ళీ వస్తుందిలే! శివాలయానికి వెళ్ళి వద్దాంరా" ప్రేమగా కోప్పడింది ఇంటిగలావిడ సుబ్బమ్మ.

"పోన్లే వదినా! మీరు వెళ్ళిరండి" అంటూ ఇంటి తాళం తీసింది కుమారి. సుబ్బమ్మ జాలిగా చూస్తూ వెళ్ళిపోయింది.

తల్లితో ఒకగంట కబుర్లు చెప్పి అసలు విషయానికొచ్చింది నిఖిత. "అమ్మా! పండక్కి నాకు చీరలేదే! మీ అల్లుడేమో మీ అమ్మగారు కొనివ్వరా? అంటున్నారే!" అని అబద్ధం చెప్పి భర్తని చెడ్డవాణ్ణి చేసేసింది.

"అయ్యో! అలా అన్నాడా అల్లుడుగారు! సరే! బిడ్డకి చీర కొనిపెట్టలేనా! మీనాన్న లేకపోయినా ఆయన డబ్బుంది, నేనున్నాను. తప్పకుండా ఇస్తాను. చీర కొనుక్కోనాన్నా అంటూ ఆత్రపడింది కుమారి.

ఎప్పుడైనా అత్యవసరానికుంటాయని దాచి ఉంచిన అయిదు వందలూ తెచ్చి కూతురికిచ్చిందామె. అందుకున్న నిఖిత మొహంలో కొండంత వెలుతురొచ్చింది. అది చూసిన కుమారి కళ్ళు చెమ్మగిల్లాయి.





## ఇషా గొప్పులు

'నా పర్సనాలిటీ ప్రతి మగాడినీ ఆకర్షిస్తుంది. అలాగని నేను ప్రతి మగాడి వెనుక వెళ్లను. నాకంటూ కొన్ని విలువలు న్నాయి'అంటోంది ఇషా. 'ఇతర వ్యాయామ హాల్లో పడి నా ఆరోగ్యాన్ని పాడుచేసుకోను. ఎప్పుడూ ఫ్రెష్‌గా ఉండడానికి ప్రయత్నిస్తుం టాను. అదే నా సౌందర్య రహస్యం' అని గొప్పలు చెబుతోంది. అవును మరి రాంగో పాల్‌వర్మని మెప్పించిన అందం నీది! అంటు న్నారంతా. సరైన బ్రేక్ లేక తన అందానికి మెరుగులు దిద్దుకుంటోందీ అమ్మడు. సిని మాల కోసమే మరి ఈ తపన అంతా. ఇండ స్ట్రీలో స్మార్ట్‌గా ఉన్నా లౌక్యం ఉండాలి. అలాంటి లక్షణాలు ఇషాలో ఎక్కువగానే ఉన్నాయంటున్నారు. ఎన్ని ప్లస్ పాయిం ట్లున్నా కాలం కలిసి రావాలి కదా!

తల్లి దగ్గరికి వెళ్ళొచ్చానని తెలిస్తే "అడిగి తెచ్చు కున్నావా?" అని భర్త అంటాడని గ్రహించి, ఎవరి చేతనో అమ్మ పంపిందని చెప్పి, ఆ ఐదువందలూ భర్తకు చూపించి చీర కొనుక్కుంది నిఖిత.

సుబ్బమ్మగారు, నిఖిత వచ్చి తల్లి కుమారిని శివా లయానికి పోనివ్వకుండా చేసిన సంగతీ, అయిదు వందలూ తీసుకువెళ్ళిన సంగతీ భర్త రాజుగారికి చెప్పితే ఆయన తలపంకించారు.

★ ★ ★


మర్నాడు చిన్నకూతురు అలేఖ్య వచ్చింది. ఆమె గవర్నమెంటు టీచర్‌గా చేస్తోంది. వస్తూనే చెప్పింది. "అమ్మా! నేను డెలివరీకి ఒక నెల ముందుగానే వచ్చేస్తానమ్మా! అక్కడ ఉమ్మడి సంసారంలో కష్టంగా ఉందే. పొద్దున్నే లేవడానికి ఓపిక ఉండటంలేదు. మా తోడికోడలు తన పనేమో తనేమో తప్ప నావైపు చూడదు" అంటూ బాధప డింది.

"ఏదో గర్భవతివి కాబట్టి లేవలేకపోతున్నావే. ఆ మాత్రానికే మీ అత్త అలా బాధపడాలా! వచ్చే యమ్మా వచ్చెయ్యి. నేను చూసుకుంటాను" తల్లి పేగు సానుభూతితో స్పందించింది. ఆనందంగా అలేఖ్య వెళ్ళిపోయింది.

ఇంటికి వెళ్ళిన తర్వాత భర్త వినయ్‌కి విషయం చెప్పింది అలేఖ్య. "ఇప్పటి నుండీ ఆవిడ నెత్తిమీద కూర్చుని బాధపెట్టడందేనికి? డెలివరీ టైమ్‌కి వెళ్ళ వచ్చులే" అన్నాడతను. మెల్లగా కొంతసేపటికి భర్తని ఒప్పించింది. చివరికతను "సరే, వెళ్తే వెళ్ళు గానీ ఖర్చులకు మన డబ్బులు వాడు" అన్నాడు.

మరుసటిరోజు లగేజీతో సహా దిగిన అలేఖ్యను అక్కున చేర్చుకుంది తల్లి. 'ఏదో ఈ కానుపు కాస్తా ముగిస్తే సరిపోతుంది. పైవాడి పిలుపు కోసం చూడడం తప్ప ఇంకేం ఉంది' అనుకుని సంతో షంగా బాధ్యత స్వీకరించింది కుమారి.

అలేఖ్య హాయిగా ఉదయం తొమ్మిదిగంటలు దాటాక నిద్రలేచి తయారయ్యి స్కూలుకి వెళు తోంది. అప్పటికి వంటచేసి వేడి వేడి అన్నం అలే ఖ్యకు పెడుతుంది కుమారి.




అలేఖ్య స్కూలుకె ళ్ళిన తర్వాత కడు పుతో ఉన్న పిల్ల కోసం జంతికలు, కారంపూస, రవ్వ లడ్లు తయారుచేసి రెడీగా పెడుతుంది కుమారి. అలేఖ్య రాగానే టిఫెన్ పెట్టి స్నానానికి వేడి నీళ్ళు పెట్టి చివర్న అలేఖ్య నిద్రపోయే సమయానికి పాలు యిచ్చి, ఆ పాలల్లో కుం... పూవు కలిపి గ్లాసు నిండా యిస్తుంది కుమా...

పాలవాడు పాలుపోస్తూ, "ఎక్కువ తీసుకుం... న్నారు. అన్నీ రాసిపెట్టమ్మా" అన్నాడు. ఈ ... లన్నింటికీ చాలానే డబ్బు అవసరం పడొచ్చు. ... సొమ్ము అసలు యాభై వేల నుంచీ తీసి ఖ... పెట్టాలి తప్పదు. అని నిర్ణయించుకొని సుబ్బ... గారితో రాజుగారికి చెప్పించింది, అవసరమై... ప్పుడు ఇవ్వమని. 'అలాగే' అన్నారాయన. అ... ఖ్యకు డెలివరీ అయ్యింది. ఆడపిల్ల పుట్టిం... ట్యూబెక్టమీ కూడా చేయించింది కుమారి. ఒక... కంటే మాకు ఎక్కువ పిల్లలు వద్దని అలేఖ్య... ముందుగానే తల్లికి చెప్పింది డెలివరీ అవగానే ఆ... రేషన్ చేయించమని.

పిల్లని చూడడానికి అలేఖ్య భర్త వినయ్ రోజూ హాస్పటల్‌కి వస్తున్నాడు. కుమారి ఒకరోజు కా... యర్ తేవడానికి ఇంటికెళ్ళిన సమయంలో వినయ్ నాలుగువేలు తీసి భార్యకిచ్చాడు. "హాస్పటల్ బిల్లూ, మిగిలిన ఖర్చులు చూసుకో" అన్నాడు.

"ఈ డబ్బుతో పాపకి చైను కొంటాను" అంది అలేఖ్య.

"అదేమిటి! ఈ ఖర్చంతా మీ అమ్మ నెత్తి... వేస్తావా?" అన్నాడు వినయ్.

"ఏం అక్కకి రెండు డెలివరీల ఖర్చు అమ్మ పెట్ట లేదా? నాకెందుకు పెట్టదు?" అసహనంగా అంది అలేఖ్య.

"మీ అక్క ఉద్యోగస్థురాలు కాదు. నువ్వు సంపా దించుకునేదానివి. నీ ఖర్చు నువ్వు పెట్టుకోవడ... సబబుగా ఉంటుంది" అనునయంగా అన్నాడు వినయ్.

"నేను కష్టపడి ఉద్యోగం చేసుకుంటున్నాను సంపాదించుకుంటున్నాను. అలా అని అమ్మానా న్నల డబ్బులో వాటా ఎందుకు వదులుకోవాలి? పిచ్చి పిచ్చి సలహాలు ఇవ్వకండి" అంది ఖరాఖ... డిగా డబ్బు దాచుకుంటూ.

"పాపమే! ఆమెను పీక్కుతిన్నట్టుగా ఉంటుంది నాకు" అన్నాడు వినయ్.

"అయినా మీకెందుకండీ అన్ని విషయాలూ ఆమె బాధ్యత కాబట్టి చూస్తుంది. ఖర్చు పెడు తుంది" అంది భర్త మనసులో కలిగిన సానుభూతి పవనాన్ని ఎగరగొడుతూ అలేఖ్య.

హాస్పటల్ బిల్ కట్టి తల్లినీ, బిడ్డనీ ఇంటికి తీసుకొ చ్చింది కుమారి. నాలుగు రోజులు అయ్యాక మెల్లగా అంది అలేఖ్య తల్లితో, "అమ్మా! పిల్లకి ఒక చైను కొంటే బావుంటుందేమోనే!"

"అవునమ్మా! నిజమే! కానీ ఇప్పటికే పదివే... యింది. ఆ సొమ్ము అసలు సొమ్ములోంచి తీసే... ఖర్చుపెట్టాను. రేపటి నుండి నాకు నెలనెలా వచ్చే వడ్డీ తగ్గిపోతుంది. ఇప్పుడే నాకు బొటాబొటీగా ...

పోతోంది. అందుకే ఆలోచిస్తున్నాను తల్లీ! అంత కంటే ఏంలేదు. ఆడపిల్లకి బంగారం పెడితేనే బావుంటుందమ్మా'' తల్లి మనసు కించపడి బాధతో విలవిలలాడింది.

"చదివించి, ఉద్యోగస్థురాల్ని చేసి, పెళ్ళి చేసినా కూడా కూతురింకా తల్లి పెట్టుపోతలకాశించే హీన స్థితిలో ఉందేమిటా'' అన్న ఆలోచన కలగలేదా బంగారు తల్లికి.

"అందుకే నేనే ఒక కాసు బంగారం కొనుక్కుని నువ్విచ్చావని చెబుతానమ్మా మా అత్తగారితో'' అంది అలేఖ్య మెల్లగా విషయానికొస్తూ.

"మా అమ్మే! మా బంగారమే! ఎంత పెద్ద మనసే నీది'' కూతుర్ని ఆప్యాయంగా హత్తుకుంది కుమారి.

మెటర్నిటీ లీవయ్యేంతవరకూ ఉండి పాపని తీసుకుని అత్తగారింటికి వెళ్ళింది అలేఖ్య.

మొత్తం అలేఖ్య పేరుమీద ఖర్చయిన సొమ్ము తీసెయ్యగా మిగిలిన సొమ్ముపై రేపటి నుండీ నెల నెలా వడ్డీ ఎంత తగ్గిపోతుందీ, తన ఖర్చునెలా తగ్గించుకోవాలీ లెక్కలు వేసుకుంటూ, కూతురు ఇన్ని రోజులుండి వెళ్ళిపోవడం వల్ల కలిగిన దిగులుతోటి బెంగగా నీరసంగా ఉంటోంది కుమారికి.

కుమారి ఒకరోజు నీరసం తట్టుకోలేక స్పృహ తప్పి పడిపోయింది. సుబ్బమ్మగారు, ఆమె భర్త కలిసి డాక్టరు దగ్గరికి తీసుకొని వెళ్ళారు. బలమైన తిండీ, విశ్రాంతి ఉంటే సరిపోతుందంటూ డాక్టర్ మందులు రాసిచ్చాడు. దానికి నాలుగొందలైంది. మళ్ళీ ఇదో ఖర్చు అని నీరసంగా అనుకుంది.

సుబ్బమ్మ భర్త రాజుగారు సహృదయుడు. సంవత్సరం క్రితం ఆ చిన్న పోర్షన్ అద్దెకు కావాలని వచ్చిన కుమారిని చూడగానే ఆయనకెందుకో ఆమెపై సోదర వాత్సల్యం కలిగింది. కుమారి సమాచారం అంతా భార్య నుండి వింటూ నిశ్శబ్దంగా ఆమె జీవనాన్ని గమనిస్తూ ఉంటారాయన.

కుమారి భర్తలేక ఒంటరిగా, పొదుపుగా బ్రతకటమూ, కూతుళ్ళిద్దర్నీ చక్కగా చూసుకోవటమూ ఆయనకు ముచ్చట కలిగిస్తున్నది. కానీ ఒకరకంగా కూతుళ్ళిద్దరూ తమ స్వార్థ ప్రయోజనాలకే తల్లిని ఎప్పుడూ ఉపయోగించుకుంటారు తప్ప అంతగా తల్లిని ఆదరించరేమో అన్న భావమూ అప్పుడప్పుడూ కలుగుతుంటూందాయనకు. పెద్దకూతురు వస్తూ పోతూ ఉండడమూ, తర్వాత చిన్న కూతురు రావడమూ, వెళ్ళడమూ కుమారి పడుతున్న శ్రమా, అయిన ఖర్చూ ఆయనకి కాస్త బాధనే కలిగించాయి.

ఆడపిల్లలు తేలిగ్గా తల్లిపై ఆధారపడుతూ ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఆమెను పీల్చి పిప్పిచేయడం తమ హక్కుగా భావించడం ఆయనకు కోపాన్ని తెప్పించింది. "ఆడపిల్లలే తల్లిని ఎక్కువగా అర్థం చేసుకుని ఆదరణ చూపకపోతే ఇక మగపిల్లలేం చూస్తారు'' అనిపించిందాయనకి.

ఆ రాత్రి ఆయన కుమారి దయనీయస్థితిని మరీ మరీ తలుచుకున్నారు. ఆయన గుండె జాలితో నిండిపోయింది.

మర్నాడు ఆలస్యంగా నిద్రలేచిన రాజుగారికి కుమారి, ఆమె పెద్దకూతురు గేటు దగ్గర మాట్లాడుకోవడం కనిపించింది.

"ఏంటమ్మా! ఇంత నీరసంగా ఉన్నావ్? నాకు కబురు చెయ్యొద్దా!'' గద్గద స్వరంతో అడుగుతోంది నిఖిత. ఆ మాటకి రాజుగారికి మొహంపై కొట్టినట్టయ్యింది. కుమారి కూతురు బహుశా తల్లిని తీసుకెళ్ళడానికి వచ్చినట్టుంది. మంచిపని చేస్తోంది. తల్లిని తమ దగ్గర పెట్టుకొని బిడ్డలా చూసుకోవాలి, అదే కూతుళ్ళ బాధ్యత. ఎంతయినా తల్లికి బిడ్డే మళ్ళీ తల్లవుతుంది. నిఖిత మంచి పిల్ల. పెద్దదికదా! పెద్ద మనసుతో వచ్చినట్టుంది. తనే ఆడపిల్లలమీద దురభిప్రాయం ఏర్పరచుకున్నాడు. తన అభిప్రాయం తప్పని నిరూపించబడటం ఆయనకు ఆనందాన్నే కలిగించింది.

అరగంట తర్వాత భార్య సుబ్బమ్మ వార్త తీసుకొచ్చింది. "కుమారి పెద్దకూతురు నిఖిత, కొడుకుని తీసుకొని వేసవి శలవులకని వచ్చిందట. నెలరోజుల పైనే ఉంటుందంట. నిఖితకు కాస్త నీరసంగా ఉంటోందిట. తల్లి దగ్గరుండి రెస్ట్ తీసుకోవాలని అనుకుంటోందట'' ఆ విషయం విన్న రాజుగారు 'హతోస్మి' అనుకున్నారు.


కూరగాయలు తేవడానికి బుట్టతీసుకుని బయలుదేరిన కుమారిని చూశారాయన. సన్నటి నీటిపొర కమ్మిందాయన కళ్ళలో. వెళ్తున్న కుమారివైపే చూస్తూ నిలబడ్డారాయన.

స్త్రీ నేడు లింగపరంగా సమాజం చూపుతున్న వివక్షనీ, ఆడతనాన్ని పురుషుడు రకరకాలుగా దోచుకొనడాన్ని గుర్తిస్తోంది. ఆ దోపిడీకి ఎదురుతిరిగి పోరాటం సాగిస్తూ ముందుకు పోతోంది.

అయితే నేడు అమ్మతనం వల్ల కూడా తాను దోపిడీకి, పీడనకు గురవుతున్నానన్న విషయాన్ని ఆమె గుర్తించడంలేదు. రేపటి తల్లులూ గమనించడంలేదు.

స్త్రీకి అమ్మతనం ఒక శాపంగా మారినప్పుడు, ఆ విషయాన్ని ఆమె గ్రహించకపోవడం ఒకింత అదృష్టమేనేమో! అది స్త్రీ పాలిట వరమేమో!

★



## పడవల పోటీ

కాంబోడియా రాజధానిలో ఏటా పడవల పోటీ అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈసారి నాలుగు వందల పడవలు అందంగా అలంకరించుకుని పోటీకి సిద్ధపడ్డాయి. రంగుల పడవలతో, వైవిధ్యమైన అలంకరణతోవున్న ఈ పడవల్ని, పోటీల్ని చూడడానికి ఈ ఏడాది ఇరవై లక్షలమంది హాజరు కావడం విశేషమట. 1998లో ముగిసిన యుద్ధం తరువాత సామాన్య ప్రజలకు ఉత్సాహం లేకుండా పోయిన తరుణంలో ఈ పడవల పోటీ అత్యంత వైభవంగా చేసుకోవడం ఆనందదాయకం అంటున్నారు అక్కడి ప్రజలు. ఈ పోటీలో ఇరవై అయిదు వేలమంది పాల్గొనడం విశేషం. యువ క్రీడాకారులందరూ తెడ్డుని లయబద్ధంగా వేస్తూ పాటలు పాడుతూ ఈ పోటీలో పాల్గొన్నారు. అన్నట్లు ఆడవాళ్ళు కూడా ఈ పోటీలో పాల్గొన్నారు. పోటీ అనంతరం ఆనందంగా టపాకాయలు కాల్చడం ప్రత్యేక ఆకర్షణ. ఏది ఏమైనా ఏటా ఓసారైనా ఇలాంటి పోటీలు పెట్టి రిలాక్స్ కావాలని నిర్ణయించుకున్నారుట!

– శశి

